జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కావలెను
ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్
రాజన్న సిరిసిల్ల జిల్లా : వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట
పెద్దపల్లి జిల్లా : జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.
ప్రజాజ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి



# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం



- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు
- గామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు
- ఆసక్తి గల విద్యార్థులకు హైదరాబాదులోని టీ వర్క్స్ సందర్శనకు ఏర్పాట్లు
- మంథని టీ వర్క్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- మంథని జూనియర్ కళాశాలలో 44 లక్షలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), నవంబర్-12:**
నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.బుధవారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని డ్రీమ్ స్టార్ట్ కార్యాలయంలో టీ వర్క్స్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సంబంధించిన మైండ్ సెట్ మేకర్ పుస్తకాన్ని ఆవిష్కరించి,ఇంగ్లీష్ టు తెలుగు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు.మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫిడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న నైపుణ్యం వెలికి తీయడానికి ప్రభుత్వం పూర్తి తోడ్పాటు అందిస్తుందని అన్నారు.

మిగతా 10లో...

# కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలి

- డంప్ యార్డులో తడి, పొడి చెత్త వేరు చేయాలి
- అవసరమైన యంత్రాలు, పరికరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- అన్ని అమ్మకాలు రైతు బజార్లో జరగాలి-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి ):**
సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కొత్త చెరువును ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. చెరువు కట్ట పైకి వెళ్లి, పరిసరాలు సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువు పరిసరాలు మొత్తం శుభ్రం చేయాలని, చెత్తాచెదారం, చెట్లు తొలగించాలని సూచించారు. ఇక్కడ అవసరమైన యంత్రాలు, సామగ్రిపై ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. **నిర్వహణ సక్రమంగా చేపట్టాలి:**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. తడి, పొడి చెత్త వేరు చేసే విధానం, ఆవరణ పరిసరాలు పరిశీలించారు. నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అన్నారు. కంపోస్ట్ షెడ్ ను పరిశీలించి కంపోస్ట్ తయారీ వివరాలను ఆరా తీశారు.

మిగతా 9లో...



# రాజన్న ఆలయ అభివృద్ధికి సహకరించాలి

- శరవేగంగా అభివృద్ధి పనుల నిర్వహణ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పనులపై ఆకస్మిక తనిఖీ

మిగతా 4లో...

## ఖనిలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం




**గోదావరిఖని , నవంబర్ 12(ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉగ్రవాద దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. నిరసనగా బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ భద్రతపై ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్ ఎస్ యు ఐ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, తిప్పారపు శ్రీనివాస్, ఎండీ. ముస్తఫా, గట్ల రమేష్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం ఆకస్మిక మూసివేత దారుణం

**-దర్శనాలు నిలిపివేతతో భక్తుల ఇబ్బందులు**

**-సిపిఐ జిల్లా నాయకుడు ముక్తికాంత అశోక్**

**వేములవాడ, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి సమయంలో మూసివేయడంపై సిపిఐ జిల్లా నాయకుడు ముక్తికాంత అశోక్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని అకస్మాత్తుగా మూసివేయడం అన్యాయమని, భక్తులకు ముందుగానే సమాచారం ఇవ్వడం దేవాలయ అధికారుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఆకస్మికంగా దర్శనాలు నిలిపివేయడం వల్ల స్థానిక వ్యాపారులు, వసతి గృహాల యజమానులు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. సిపిఐ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, కానీ ప్రజల జీవనోపాధి దెబ్బతినే విధంగా తీసుకునే నిర్ణయాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కావని స్పష్టం చేశారు. రానున్న మహాశివరాత్రి, సమ్మక్క%-%సారక్క జాతరల వంటి ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి చర్యలు తీసుకుంటే భక్తుల ఆగ్రహానికి గురికావడం తప్పదని హెచ్చరించారు. ఆలయాన్ని మూసివేయాల్సిన అవసరం ఏమిటో, దానికి సంబంధించిన కారణాలు ప్రజలకు వెల్లడించాలని ఆయన కోరారు. ప్రజా నిర్ణయాల్లో పారదర్శకత అవసరం అని, అధికారులు భక్తులతో, స్థానిక నాయకులతో చర్చించి తగిన సమాచారం ఇవ్వాలని అశోక్ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, ఆలయ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన ఇవ్వకపోవడం గమనార్హం అన్నారు. సిపిఐ(ఎం) పార్టీ ఈ అంశంపై పరిశీలన జరిపి, సమస్యకు తక్షణ పరిష్కారం తీసుకురావాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.



## నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు వితరణ

**చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు**

**ముస్తాబాద్: నవంబర్ 12( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో ని కొమిరే రేణుక కూతురు పవిత్ర వివాహం గురువారం నాడు ఉన్నందున వారి యొక్క ఆర్థిక పరిస్థితి బాగాలేక మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావు కి తెలపడంతోనే మంచి మనసుతో నిరుపేద కుటుంబ పెళ్లి కూతురుకు పుస్తె మట్టెలు అందించడం జరిగింది నిరుపేద కుటుంబ సభ్యులు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావు కి ధన్యవాదాలు తెలిపారు,



## అసోసియేషన్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆత్మీయ సమ్మేళనం



**" కరీంనగర్ టౌన్ నవంబర్ 12( ప్రజా జ్యోతి):** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎ ఎ సీ ఐ ఆధ్వర్యంలో"తెలంగాణ రాష్ట్రంలో అలయన్స్ ఉద్యమ అభివృద్ధి" అనే అంశంపై ఒక ఇంటరాక్టివ్ సెషన్ 2025 నవంబర్ 9వ తేదీన మధ్యాహ్నం 1 గంట నుండి 3 గంటల వరకు ఐ ఎం ఎ. హాల్, కరీంనగర్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అలీ బి. తిరుపతి రాజు , మాజీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, వ్యవస్థాపకుడు, మార్గదర్శకుడు, మరియు ప్రస్తుత ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలీ ఆర్కే సక్సేనా జీ అలయన్స్ గ్లోబల్ వృద్ధికి ప్రధాన శక్తిగా హాజరై ప్రసంగించారు. డిస్ట్రిక్టులు 137, 137, 258, 271 నుండి డి జి ఎస్, డి జి ఎస్, పి డి జి ఎస్, డి సీ ఎస్ ఎస్, డి సీ టి ఎస్ మరియు పి ఆర్ ఓ లు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా అలయన్స్ సేవా కార్యక్రమాల విస్తరణ, ఐక్యత, మరియు సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అలీ డాక్టర్ శ్రీనివాస్ఎలగందులమరియుస్ఫూర్తిదాయక మార్గదర్శనం చేసిన అలీ బి. తిరుపతి రాజు పాల్గొన్న సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఈద కుమార స్వామి, ప్రస్తుత డిస్ట్రిక్ట్ గవర్నర్ చెరిమల వెంకటేశ్వర్లు, గత డిస్ట్రిక్ట్ గవర్నర్ గాలిపెల్లి నాగేశ్వర్, పులాల శ్యాం, మోర అంజయ్య, పోలు సత్యనారాయణ, పసుల సతీష్ , డి. వేణు కుమార్, సుద్దపల్లి ప్రసాద్ , గుజ్జ శ్రీనివాస్, రేణుక, నాజియా, నిర్మల,తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన ఆచార్యునికి జీవిత సాఫల్య బహుమతి ప్రధానం



**కరీంనగర్ టౌన్, నవంబర్ 12( ప్రజాజ్యోతి):** రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, తెలంగాణ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ఉర్దూ పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ చూపించిన ఆచార్యులకు బహుమతులు ప్రధానంచేసింది. మన శాతవాహన విశ్వవిద్యాలయ ఉర్దూ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ నజీముద్దీన్ మునవర్ ఉర్దూలో చేసిన పరిశోధనలకు గాను జీవిత సాఫల్య పురస్కార బహుమతికి ఎంపిక చేసి ప్రశంసా పత్రంతో పాటు 50 వేల రూపాయల నగదు బహుమతిని రవీంద్ర భారతిలో రాష్ట్ర మైనారిటీ శాఖామాత్యులు మహమ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా అందజేశారు. జగిత్యాల వాసైన డాక్టర్ నజీముద్దీన్ మునావర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం. ఏ ఉర్దూ, పిహెచ్డి పూర్తి చేసి 2008 లో ఉర్దూ విభాగంలో చేరారు. దాదాపు 21 సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉన్న ఆయన గతంలో ఉర్దూ శాఖాధిపతిగా వ్యవహరించారు. ప్రస్తుతం ఉర్దూ విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా స్పోర్ట్స్ బోర్డుకు సెక్రెటరీగా, విశ్వవిద్యాలయాల వసతి గృహాల చీఫ్ వార్డెన్గా వ్యవహరిస్తున్నారు. ఆయన మూడు పుస్తకాలు రచించి నాలుగు పుస్తకాలకు సంపాదకుడిగా పని చేశారు. మూడు జాతీయ, ఒక అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. దాదాపు 15 పరిశోధన పత్రాలను వివిధ సెమినార్లలో సమర్పించారు. 25 పత్రాలను వివిధ పుస్తకాలలో రాశారు. ఆయన రాసిన మూడు పుస్తకాలకు ఉత్తమ పుస్తకాలుగా బహుమతి పొందారు. ఆయన మూడు రెఫ్రెషర్ కోర్సులు ఓరియంటల్ లాంగ్వేజ్,మల్టీ లాంగ్వేజ్, ఎడ్యుకేషనల్ సైకాలజీలలో పూర్తి చేశారు. ఈయన ఇంతకుముందు 2023 24 సంవత్సరానికి ఉర్దూ అకాడమీ నుంచి ఉత్తమ టీచర్ బహుమతిని కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ తో కలిసి శాలువతో విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో సత్కరించి అధ్యాపకులు మేలైన పరిశోధనలతో విశ్వవిద్యాలయాలకు పేరు తీసుకురావాలని వీటి వలన నాక్ అక్రిడేషన్ సులువు అవుతుందని అధ్యాపకులు మేలైన పరిశోధనలతో విశ్వవిద్యాలయాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆచార్య సుజాత,ఉర్దూ విభాగాధిపతి డాక్టర్ అబ్రారూల్ బాఖీ, డాక్టర్ జాఫర్, డాక్టర్ హుమేరా తస్లీమ్, వివిధ శాఖాధిపతులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## పోలంపల్లి లో బండి సంజయ్ సైకిల్ ల పంపిణి




**తిమ్మాపూర్ నవంబర్ 12 ( ప్రజాజ్యోతి ):** పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను బుధవారం పోలంపల్లి పాఠశాలలో పంపిణి చేసారు. స్థానిక బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి మండల అధ్యక్షులు జగదీశ్వర చారి మాట్లాడుతూ సైకిల్ లే కాకుండా 10 వ తరగతి వారి పరీక్ష ల ఫీజు లను కూడా కేంద్ర మంత్రే చెల్లించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. సైకిల్ లతో పాటుగా విద్యార్థుల పరీక్ష ఫీజులను చెల్లిస్తున్నటువంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంచార్జ్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వొద్నాల రవీందర్,పడాల శ్రీనివాస్ గౌడ్,పడాల సారయ్య, రాపర్తి రవీందర్, బుడిగె మహేష్,బుడిగే నరేష్, కాశవేణి రాజు,పచ్చిమట్ల మల్లయ్య, పడాల తిరుపతి,రేగూరి సుగుణాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి కోసం వేధిస్తున్న కొడుకు కోడలుపై పిర్యాదు

-ఆర్డిఓ ను కలిసిన వృద్ధ దంపతులు

**జమ్మికుంట, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఆస్తికోసం తన పెద్ద కొడుకు కోడలు తెల్ల కాగితం మీద సంతకం చేయించుకొని ఆస్తి కాజేయాలని ప్రయత్నిస్తున్నారని హుజురాబాద్ ఆర్డిఓ కార్యాలయం లో ఫిర్యాదు చేసిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకుంది... వివరాల్లోకి వెళితే, జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 22వ వార్డుకు చెందిన గుల్లి లక్ష్మీ -మొగిలి లకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నది. పెద్ద కొడుకు కోడలు గుల్లి సంపత్ – స్వరూప లు మాకు ఉన్న ఆస్తి రాసి ఇవ్వాలని తెల్ల కాగితం మీద సంతకాలు చేయించుకున్నారని వారు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్న మాకు మొగిలి 2017 సంవత్సరంలో రెండు కాళ్లు కోల్పోయాడని అప్పటినుంచి కనీసం మా బాగోగులు కూడా చూడని పెద్ద కొడుకు కోడలు ఇప్పుడు ఆస్తి కోసం మాతోపాటు మా చిన్న కొడుకును వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద కోడలు స్వరూప అంగన్వాడి లో విధులు నిర్వహిస్తూ ఆర్థికంగా ఉన్నప్పటికీ ఆస్తి కోసం మమ్మల్ని వేధిస్తున్నారని గుల్లి లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మా పెద్ద కొడుకు కోడలు గత పది సంవత్సరాలుగా వేధింపులకు గురి చేసినప్పటికీ ఓపికతో ఉన్నామని ఆ ఓపిక



నశించిందని అధికారులు విచారణ చేసి మాకు న్యాయం చేయాలని హుజురాబాద్ ఆర్డీవో ను కలిసామని లక్ష్మీ తెలిపారు. గతంలో ఇదే విషయంపై జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ మాకు న్యాయం జరగలేదని ఆమె పేర్కొన్నారు. మాకు ఉన్న ఆస్తిపాస్తులు ముగ్గురు పిల్లలకు సమానంగా పంచుతామని చెప్పినప్పటికీ, మొత్తం ఆస్తి నాకే కావాలని పెద్ద కొడుకు కోడలు నరకం చూపిస్తున్నారని ఈ విషయంలో అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఇటీవలే కూతురు రమాదేవి తన భర్తను కోల్పోయి హైదరాబాదులో జీవిస్తుందని మాకు ఉన్న ఆస్తి లో ఆమెకు కూడా భాగం ఇస్తామని తెలిపారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

-బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన 10వ తరగతి విద్యార్థులు

**మానకొండూర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బుధవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు ఈ సందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మీపూర్ గ్రామంలో 61వ పోలింగ్ బూత్ అధ్యక్షులు ఉప్పు సాయి నితీష్ పటేల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానకొండూర్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటికే మోడీ గిఫ్ట్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణీ చేయడమే కాకుండా వారికి పరీక్ష ఫీజు చెల్లించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించి



విద్యార్థుల మనసు గెలుచుకున్నారని కొనియాడారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పరీక్ష ఫీజు చెల్లించడం గొప్ప విషయం అని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి హరీష్, కట్కూరి రాజిరెడ్డి, రాపాక అశోక్, గుండేటి సంపత్, బొంకురి అజయ్, రమేష్, రాజయ్య, 10వ తరగతి విద్యార్థులు చుక్క రిత్విక్, కాల్వ రామ్ చరణ్, కాల్వ సాయి చరణ్, కొట్టే అజయ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సమాచారం ఇవ్వకుండా రాజన్న దర్శనాల నిలిపివేత సరైందికాదు

- బీజేపీ సీనియర్ నాయకుడు ప్రతాప రామకృష్ణ



**వేములవాడ, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనాలు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా నిలిపేయడంపై బీజేపీ పట్టణ శాఖ ఖండించింది. బుధవారం రాజన్న ఆలయం ముందు సీనియర్ నాయకులు ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధికి బీజేపీ పార్టీ వ్యతిరేఖం కాదని, ఆలయం మూసివేస్తే ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ అనేక కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ముందుగా ఆలయంలోని దర్గాను తొలగించిన తర్వాతే దేవత మూర్తుల విగ్రహాలను ముట్టుకోవాలన్నారు. రాజన్న దర్శనాల విషయంలో అధికారులుభక్తులకు, ప్రజలకు స్పష్టమైన ప్రకటన అధికారులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, రేగుల రాజకుమార్, మెరుగు లక్ష్మణ్, అన్నం నరసయ్య, పిన్నింటి హనుమాండ్లు నామాల శేఖర్, కొన్నాళ రఘుపతి, నేరెళ్ల సాయి, గుడిసె మనోజ్, లాల శేఖర్, సగ్గు రాహుల్, గుంటి కనకయ్య, జవ్వాజీ శేఖర్, డాక్టర్ వెంకన్న, నాయకులు నేరెళ్ల కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్ల కమిషన్ పెంపు కోసం

-రాష్ట్ర కమిటీ సిరిసిల్లలో సమావేశం

-ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వనమల సత్యం




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** ప్రజా జ్యోతితెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు సిరిసిల్ల సమావేశం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పేపర్ చదవడం పెరగాలి సెల్ ఫోన్ నియోగం తగ్గించాలి సెల్ఫోన్ వినియోగం వలన ఎన్నో అనారోగ్యలు జరుగుతున్నాయి వాటిని తగ్గించాలంటే పేపర్ వినియోగం పెరగాలి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఉప్పు రాజేందర్ రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శి రణం రవీందర్ గౌడ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కురికాల ప్రసాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పోచపల్లి రాజు ఉపాధ్యక్షులు తడుక చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి మల్లేశం అన్ని జిల్లాల అధ్యక్షులు దాదాపు 40 మంది పేపర్ ఏజెంట్లు బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా రాజన్న దర్శనం

- భీమన్న ఆలయంలో ఆర్జిత సేవలు, మొక్కుబడులు

- ఈవో ఎల్ రమాదేవి

**వేములవాడ, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):** శ్రీ రాజరాజేశ్వర స్వామి



దర్శనం విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లుఈవో ఎల్ రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధి పనులు వేగవంతమైయ్యాయని, దీంతో పనిచేయు సమయంలో భక్తులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున పరోక్షంగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతీ మహాస్వామి వారి ఆజ్ఞానుసారం భక్తుల సౌకర్యార్థం శ్రీ స్వామి వారి అమ్మవారి దర్శనములు తూర్పు రాజగోపురం జరిగిన ఎదురుగా ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులచే నిర్వహించబడు ఆర్జిత సేవలు,అభిషేకములు,అన్న పూజలు, కుంకుమ అర్చనలు, కళ్యాణములు, కోడె మొక్కు బడులు మొదలగు సేవలు శ్రీ భీమేశ్వరాలయం నందు ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సమ్మక్క-సారలమ్మ సేవలో యెల్ల పోశెట్టి

**వేములవాడ, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టిబుధవారం మేడారం సమ్మక్క – సారలమ్మనుకుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. వారి వెంట బి శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, జి శ్రీనివాస్, బి రాజు, బి శేఖర్, బి సతీశ్ తదితరులు ఉన్నారు.



# రాజన్న ఆలయ అభివృద్ధికి సహకరించాలి

**-శరవేగంగా అభివృద్ధి పనుల నిర్వహణ- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- పనులపై ఆకస్మిక తనిఖీ**



**వేములవాడ, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక చొరవతో నిధులను మంజూరు చేస్తున్నారని, 150 కోట్లతో ఆలయ అభివృద్ధి పట్టణ అభివృద్ధి శరవేయంగా జరుగుతున్నాయని తెలిపారు.శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారి అనుమతులతో ముందుకు పోతున్నామని, ఇటీవల స్వామి వారి స్వయంగా వచ్చి రాజన్న ఆలయంలో పరిశీలన జరిపి పలు సూచనలు, సలహాలు ఇచ్చారన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయం ముందర రావి చెట్టు వద్ద ఎల్ ఈ డి స్క్రీన్ ద్వారా దర్శన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆర్జిత సేవల కోసం భీమేశ్వర ఆలయంలో తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని,స్వామివారి కళ్యాణం, కోడే, కుంకుమ పూజ, సత్యనారాయణ వ్రతం, అన్ని రకాల ఆర్జిత సేవలకు భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రజల భక్తుల మనోభావాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకుంటున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రాజన్న భక్తులు అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# అంగన్వాడీల్లో సేవలపై విస్తృత అవగాహన కల్పించాలి

**-పౌష్టికాహారం ఇవ్వాలి ఉత్తమ సేవలు అందించాలి-మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్**

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ -12(ప్రజాజ్యోతి):** అంగన్వాడీ కేంద్రాల్లో అందించే అన్ని సేవలపై విస్తృత ప్రచారం కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ ఆదేశించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖపై సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి కార్యదర్శి అనిత రామచంద్రన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోపోషణలోపంతో ాధపడుతున్న వారి వివరాలు అధికారులను తెలుసుకున్నారు. పోషణ లోపంతో బాధపడుతున్న వారికి అందించాల్సిన సేవల గురించి అందుతున్న సేవల స్థితిగతులపై ఆరా తీశారు. అలాగే ప్రభుత్వం తరపున అందిస్తున్న ఆహార పదార్థాలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అనేది పరిశీలించారు. అలాగే సూపర్వైజర్ లను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. అంగన్వాడీలలో పిల్లల హాజరు శాతం పెంచడానికి చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. ప్రతి వారం ఎగ్ బిర్యానీ పెట్టాల్సిందిగా ఆదేశించారు. అలాగే గర్భిణీలకు ప్రతి అంగన్వాడికి రెండు చొప్పున బెంచీలు అందిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే పోషన్ ట్రాకర్, ఎన్ హెచ్ టి ఎస్ అప్ లలో లబ్దిదారుల సంఖ్యను పోల్చి చూసి పరిశీలించారు. సఖి ద్వారా అందుతున్న సేవలను తెలుసుకున్నారు. అలాగే అందరూ వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి నైపుణ్య శిక్షణ ఇవ్వవలసిందిగా ఆదేశించారు. బాల్యవివాహాలు జరగకుండా గ్రామాలలో బేటీ బచావో బేటి పడావో ద్వారా ప్రత్యేక కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులపై ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా ఇంటర్నల్ కమిటీ లను ఏర్పాటు చేయాలని, వారందరికీ చట్టం పైన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులకు వయోవృద్ధులకు ఉపకరణాలు పరికరాలు అందించాలని సూచించారని తెలిపారు. ఎంతో శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రస్తుతం జరిగిన క్యాంపుల వివరాలను పరిశీలించి విజయవంతం కావడానికి కృషిచేసిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న డేకేర్ సెంటర్ గురించి అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు, వయోవృద్ధులందరికీ పరికరాలు అందించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించి వారికి ఎలాంటి వసతులు అందుతున్నాయి అని ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఆర్డీడి ఝాన్సీ, జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం, సిడిపివోలు ఉమారాణి, సౌందర్య, డిహబ్ కోఆర్డినేటర్ రోజా, డిసిపిఓ కవిత, సఖి కోఆర్డినేటర్ మమత, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బాలకిషన్, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ వారిచే నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం





**ఎల్లారెడ్డిపేట నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామానికి చెందిన నీరాంక స్వప్న ఆశా కార్యకర్త చికిత్స కోసం లైన్స్ క్లబ్ ఎల్లారెడ్డిపేట వారి వారిచే స్వప్న నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం తన వంతు సహాయంగా 12 వేల రూపాయలను అందజేశారు. అదే విధంగా బాల్యమిత్ర ఫౌండేషన్ గొల్లపల్లి సభ్యులు తమ వంతు సహాయంగా 4,500 రూపాయలను అందించారు .ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొలనూరు శంకర్ ,ట్రెజరీ రావుల ముత్యం రెడ్డి ,లైన్స్ క్లబ్ బాధ్యతలు నంది కిషన్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి పాటి దేవయ్య, జనగామ సత్యనారాయణ , తదితరులు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 20 సెల్ ఫోన్లు అప్పగింత



**కరీంనగర్ క్రైం,నవంబర్ 12,ప్రజాజ్యోతి:**వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 20 సెల్ ఫోన్లను కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు కనిపెట్టి ఏసిపి వెంకటస్వామి,త్రీ టౌన్ సిఐ జాన్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం బాధితులకు అప్పగించారు,ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 20 మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ లో ద్వారా గుర్తించి రికవరీ చేయడం జరిగిందన్నారు,సిఈఐఆర్ ఆధునిక సాంకేతికతను వినియోగించి పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించవచ్చు అని,దీనివల్ల వ్యక్తిగత సమాచార భద్రత కూడా ఉంటుందన్నారు.మన వివరాలు నమోదు చేసి లాక్ చేయవచ్చని మొబైల్ దొరికిన తర్వాత అన్ లాక్ చేసుకునే సౌలభ్యం కూడా ఉంటుందన్నారు.ఫోనులను రికవరీ చేయడంలో కృషి చేసిన సిబ్బంది అభినవ్, సాయి నేత్రలను ఏసీపీ అభినందించారు.

# మోడల్ స్కూల్ నామాపూర్ లో డిజిటల్ శిక్షణ ముగింపు

**- విద్యార్థులకు ఈ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ ముగింపు**

**- మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి**




**ముస్తాబాద్: నవంబర్12(ప్రజా జ్యోతి):**ముస్తాబాద్ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ నామాపూర్ నందు మూడు రోజులపాటు జరిగిన డిజిటల్ శిక్షణ కార్యక్రమం మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల గణితం సామాన్య శాస్త్ర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు, విద్యార్థిని విద్యార్థులకు ఈ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ మారుతున్న విద్యా విధానానికి ఉపయోగపడేలా ఉంటుందని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి రెడ్డి, తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల డిఐఈఓగా సిహెచ్ శరత్ కుమార్ బాధ్యతలు



**వేములవాడ, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ నూతన విద్యాధికారిగాసిహెచ్ శరత్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన వై శ్రీనివాస్ఆన్‌డ్యూటీపై ఇంటర్మీడియట్ బోర్డుకుకి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న సిహెచ్ శరత్ కుమార్రాజన్న సిరిసిల్ల డిఐఈఓగాబాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు నూతన డిఐఈఓకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫ్లెక్సీలు హోర్డింగ్స్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్

**కరీంనగర్ టౌన్, నవంబర్ 12( ప్రజాజ్యోతి):** జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా గత రెండు రోజులుగా నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హోర్డింగులు, ఫ్లెక్సీలు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.నల్గొండ పట్టణంలో జాగృతి జనంబాటలో వస్తున్న కవితక్క స్వాగతం తెలపడానికి ఏర్పాటు చేసుకున్న హోర్డింగులు, ఫ్లెక్సీలను రాత్రికి రాత్రే తొలగించడం

ప్రభుత్వం యొక్క దివాలా కోరుతనానికి నిదర్శనమన్నారు.కవిత ప్రజల మనస్సులో ఏర్పాటు చేసుకున్న స్థానాన్ని ఎవరు చెరిపెయ్యలేరని అన్నారు.

# జూబ్లీ హిల్స్ఎన్నికల్లో భారీ మెజారిటితో విజయం సాధిస్తాం

**-సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాం**

**-సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):** అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో బ్యాంక్ సభ్యులు కాంగ్రెస్ నాయకులను గెలిపించారని చైర్మన్ ఎన్నికతో అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చిందని అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ దే అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఎన్నికలలో కూడా భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుస్తుందని రాబోయే రోజుల్లో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయ పరంపర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇక్కడి నుండి వెళ్లి జూబ్లీ హిల్స్ ఎన్నికలలో పనిచేసిన ప్రతి నాయకునికి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామాలతో పాటు నగర ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంతృప్తితో ఉన్నారని రాబోయే రోజుల్లో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,లక్ష్మణ్ కుమార్ ల మరియు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ల సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులం,కార్యకర్తలం మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని అన్నారు.సుడా నిధులతో పలు అభివృద్ధి మరియు సుందరీకరణ పనులు చేపట్టామని రాజీవ్ చౌక్ సుందరీకరణతో పాటు రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని,వన్ టౌన్ పోలీస్ స్టేషన్



ముందు కూడలి సుందరీకరణ చేస్తున్నామని,ప్రధాన రహదార్లలోని డ్రైనేజీలపై వర్టికల్ గార్డెన్లు ఏర్పాటు చేస్తామని అల్గునూర్ బ్రిడ్జి పై గార్డెన్ ఏర్పాటు చేస్తామని వీటితో పాటుగా అవసరమైన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టి అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ పరంపర కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈసమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,ఎండి చాంద్,అస్థపురం రమేష్,అనిల్ కుమార్,మిరాజ్,బషీర్,భారీ,ఆంజనేయులు,అష్రఫ్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్ తో క్యాన్సర్ల నివారణ

**- ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఎన్ పద్మలత**

**-గౌతమ్ మాడల్ విద్యార్థులకు 'హెచ్‌పివి'పై అవగాహన**

**వేములవాడ, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రాంగణంలో బుధవారం సర్వికల్ క్యాన్సర్ నివారణకు వినియోగించే హెచ్పివి వ్యాక్సిన్‌పైకరీంనగర్ ఆబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజిస్ట్ సొసైటీ అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఎన్ పద్మలత విద్యార్థులకు సర్వికల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించారు. డాక్టర్ పద్మలత మాట్లాడుతూ సర్వికల్ క్యాన్సర్‌తో పాటు ఇతర క్యాన్సర్లను నివారించడంలో హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో మేలు చేస్తుందన్నారు. తొమ్మిది నుండి 45 ఏళ్ల వయస్సు వరకు ఉన్న మహిళలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని



సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్వప్న, డాక్టర్ మాధురి, డాక్టర్ దీప్తి, డాక్టర్ సింధు, డాక్టర్ ఉషా, డాక్టర్ శోభారాణి వ్యాధి నిరోధక చర్యలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే ఆరోగ్య జాగ్రత్తలపై చైతన్యం పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరికిషన్, శివ సాయి చరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హమ్మయ్య !పదిర రోడ్డుపై గుంత మరమ్మతయింది

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కామారెడ్డిబి సిరిసిల్ల హైవే పైన గల పదిర బస్టాండ్ సమీపంలోని వంతెనపై ప్రమాదకరమైన గోతి (రంధ్రం రోడ్డు మధ్యలో ఏర్పడింది.దీనిని పలువురు ప్రయాణికులు ప్రమాదాన్ని గురవుతారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజా సంఘాలు ,రాజకీయ నాయకులు, దీని పైన



తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు . దీనికి శాశ్వత మరమ్మతులు చేయాలని పలువురు విజ్ఞప్తులు చేశారు. ఎట్టకేలకు బ్రిడ్జి పైన ప్రమాదకరమైన గుంత రంధ్రాన్ని సిమెంట్ పూడ్చి మరమ్మతులు చేశారు .వాహన చోదకులు ,ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా ఖేల్ ఉత్సవ్



**కరీంనగర్ టౌన్, నవంబర్12( ప్రజాజ్యోతి):** స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో "ఖేల్ ఉత్సవ్" ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఅల్ఫోర్స్ విద్యాసంస్థలఅధినేతడా.వి.నరేందర్‌రెడ్డిహాజరై మాట్లాడారు.విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని, వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇష్టమైన క్రీడలలో శిక్షణ ఇచ్చినైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఉత్సవాలలో భాగంగా ఫుట్బాల్, బాస్కెట్ బాల్, త్రో బాల్, నెట్బాల్, ఖోఖో, కబడ్డి, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ తదితర క్రీడలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

**-పేద విద్యార్థులకు మెరుగైన విద్య**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):** వేములవాడ మండలంలోని



మహాత్మ జ్యోతిబాపూలే గర్ల్స్ స్కూల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు, విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ మర్రిపల్లి చందనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని, విద్యార్థుల ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.తల్లిదండ్రులు ముఖ్యంగా ఆడపిల్లలను కచ్చితంగా చదివిపించాలన్నారు. ఎవరిని కూడా పనులకు పంపించకూడదని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలూ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు అని తెలిపారు. విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు, కళాశాలలు , రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.రెసిడెన్షియల్ విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామని అన్నారు. నూతనంగా 11 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో నియమించామని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా చేశామని అన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నామని, ఐటిఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసుకొని అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నామని అన్నారు.200 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 20 నుంచి 25 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, ఏసిడిపిఓ సుచరిత కేజీబీవీ కోఆర్డినేటర్ పద్మజ, సూపర్వైజర్ శంకరమ్మ, ఎల్సిపిఓ అంజయ్య మరియు కేజీబీవీ ప్రిన్సిపల్ పాఠశాల సిబ్బంది మరియు ఐసిపిఎస్ చైల్డ్ లైన్ సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది..

# మైసమ్మ గుళ్లు కూల్చిన విధ్వంసకులరా ఖబర్దార్

**-బాధ్యులపై తగన చర్యలు తీసుకోవాలి-ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తాం**

**-మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని , నవంబర్ 12(ప్రజా జ్యోతి):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మైసమ్మ అమ్మవారి దేవాలయాలను కూల్చివేయడంపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మొత్తం 46 మైసమ్మ,వేల్పులమ్మ గుళ్లు కూల్చివేయడం దారుణమన్నారు.మైసమ్మ గుళ్లు కూల్చిన వారు తగిన మూల్యం చెల్లించక తప్పదని,రామగుండం ప్రజలు మైసమ్మ అమ్మవారిని ఆరాధించడం పరంపరగా వస్తోందని,అలాంటి దేవాలయాలను కూల్చడం ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు.ఈ కూల్చివేతలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పోలీసు,ఇంటలిజెన్స్ విభాగాల వైఫల్యమని ఆయన విమర్శించారు.రామగుండం ఎమ్మెల్యే ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించాలని,బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ,హిందూ సంఘాలు,ప్రజాసంఘాలు కలిసి మున్సిపల్ కార్యాలయం ముట్టడి,రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించాయని ఆయన గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీకి గుళ్లు కూల్చివేతలతో సంబంధం లేదని చెబుతున్నప్పటికి గుళ్లు తిరిగి నిర్మించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికైనా పోలీసు అధికారులు గాని




ఎమ్మెల్యే గాని కార్పొరేషన్ అధికారులు గాని స్పందించి కూల్చివేతలపై పూర్తి వివరణ ఇవ్వాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి దిగుతామని చందర్ హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ ఆముల నారాయణ,నాయకులు గోపు ఐలయ్య యాదవ్,బొడ్డు రవీందర్,మెతుకు దేవరాజు,నూతి తిరుపతి,మేడి సదానందం,దొమ్మేటి వాసు,సట్టు శ్రీనివాస్,జక్కుల తిరుపతి వెంకటస్వామి,కోడిరామకృష్ణ,చింటూ కుమార్ నాయక్,అవునూరి వెంకటేష్, బచ్చల రాములు,శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

# హుజూరాబాద్ లో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

**జమ్మికుంట, నవంబర్12 ( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ సేవల్లో చురుకుదనం, పారదర్శకతతో ఉత్తమ కమిషనర్ ప్రశంసలు అందుకున్న హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య పిల్లల ఆరోగ్యం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. ఇటీవల జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి ప్రాథమిక, సెకండరీ పాఠశాలల వంటశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా బోర్నపల్లి పాఠశాలల వంటశాలల్లో నెలకొన్న తీవ్ర అపరిశుభ్రతపై కమిషనర్ సమ్మయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కలుషిత ఆహారం వలన విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉన్నందున ఆయన అప్పటికప్పుడే కీలక నిర్ణయం తీసుకున్నారు..వంటశాలలను ప్రతిరోజూ నీట్గా ఉంచుకోవాలి. విద్యార్థులకు పెట్టే భోజనం అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. విద్యార్థుల ఆరోగ్యంతో రాజీ పడటానికి వీల్లేదు!" అని వంట సిబ్బందికి ఆయన కఠినంగా సూచించారు. స్పాట్లోనే మున్సిపల్ సిబ్బందితో క్లీనింగ్... కమిషనర్ సమ్మయ్య కేవలం ఆదేశాలు ఇచ్చి ఊరుకోకుండా సమస్య పరిష్కారం కోసం తక్షణమే రంగంలోకి దిగారు. వెంటనే మున్సిపల్ సిబ్బందిని రప్పించి వారి



పర్యవేక్షణలో ఆయా వంటశాలలను పూర్తిగా శుభ్రం చేయించారు. మున్సిపల్ కమిషనర్ స్వయంగా దగ్గరుండి క్లీనింగ్ చేయించడం పట్ల ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

**కఠిన హెచ్చరికలు..**భవిష్యత్తులో ఇటువంటి అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయకూడదని కమిషనర్ గట్టిగా హెచ్చరించారు. వంటలు చేసే మహిళలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని మాత్రమే అందించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు చేయని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు..

# రైతులకు సహజ వ్యవసాయం పై అవగాహన సదస్సు

**గంగాధర నవంబర్ 12(ప్రజా జ్యోతి):** నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ పథకంలో భాగంగా మంగళవారం గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సహజ వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి డివిజన్ ఏడిఏ ప్రియదర్శిని హాజరై రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలు మెలకువల గురించి తెలియజేశారు. రైతులందరు ప్రకృతి వ్యవసాయాన్ని ఆవలింభిచాలని, అలా చేయడం వలన ఎన్నో ఉపయోగాలు లాభాలు ఉంటాయని తెలియజేశారు.



అలాగే %చీ+నా% ప్రతినిధులు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలని మరియు మారుతున్న కాలంలో రసాయన ఎరువులను వాడి నేలను సాగు చేయడం వలన జరిగే అనర్ధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గారు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు %చీ+నా% ప్రతినిధులు ఉపేందర్, రాజేష్ కుమార్, రైతు సోదరులు పాల్గొన్నారు.

# యోగా క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అభినందన



**కరీంనగర్ టౌన్ నవంబర్ 12 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి యోగాసనా క్రీడా పోటీలలో ఓవరాల్ చంపియన్షిప్ సాధించిన కరీంనగర్ జిల్లా క్రీడాకారులని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అభినందించారు. ఈనెల 9న రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపి అంతర్జాతీయ పాఠశాలలో తెలంగాణ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ క్రీడాకారులు అద్వితీయ ప్రతిభ కనబరిచి 83 పాయింట్ల తో ఓరల్ ఛాంపియన్షిప్ సాధించారు. ఈ పోటీలో ఐదుగురు స్వర్ణ పథకాలు నలుగురు రజత పథకాలు నలుగురు కాంస్య పథకాలు సాధించిన క్రీడాకారులను బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి యోగాలో జిల్లా కీర్తిని దశాబ్దాలుగా ఆధిపత్యాన్ని కొనసాగించడం విశేషం అన్నారు. మిగతా క్రీడలతో పోలిస్తే యోగ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అని ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వాములు కావాలని అన్నారు. జాతీయ స్థాయిలో సైతం జిల్లా క్రీడాకారులు పథకాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. రెండు దశాబ్దాలుగా జిల్లా యోగా అసోసియేషన్ క్రీడాకారుల సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధమైన శిక్షణతోనే రాష్ట్రస్థాయిలో 16 సార్లు వరుస విజేతలుగా నిలుస్తు జాతీయ స్థాయిలో పథకాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి గుంటి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్ జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ కోశాధికారి స్వరూప చారి, కోచులు వి. కిష్టయ్య పి పి పి మల్లేశ్వరి ఏ ఆనంద్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో పారిశుద్ధ పనులు

**చెత్త కుప్పలను తొలగించిన సిబ్బంది**

**గోదావరిఖని , నవంబర్ 12(ప్రజా జ్యోతి):** రామగుండం కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు జి ఎం కాలనీ,జి డి కె వన్ ఇంక్ లైన్ మోరీ వద్ద పేరుకుపోయిన చెత్తను సింగరేణి పారిశుద్ధ్య విభాగం సిబ్బంది బుధవారం తొలగించారు.ఇటు క్వార్టర్లు అటు బొగ్గు గని ఉన్న ప్రాంత%శీ% కావడంతో సింగరేణి ద్వారా పారిశుద్ధ్య



నిర్వహణ జరుగుతుంది.కొంతకాలంగా మోరీ వద్ద చెత్త కుప్పలు పేరుకు పోయి దుర్గంధం వ్యాపిస్తుందని ఫిర్యాదు రావడంతో వెంటనే సింగరేణి అధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించాలని ఆమె కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.నగర పాలక సంస్థ అధికారులు సంబందిత సింగరేణి పారిశుద్ధ్య విభాగం సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు చెత్త కుప్పలను తొలగించారు.సింగరేణి కార్మికులతో పాటు జనగామ గ్రామానికి వెళ్ళే రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో రాత్రి పూట చీకటి ఉండకుండా సింగరేణి ద్వారా వీధి దీపాలు ఏర్పాటు చేయించడానికి కూడా చర్యలు తీసుకోనున్నట్లు కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు.మల్కాపూర్ శివారులోని మున్సిపల్ డంపింగ్ యార్డ్ లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చెత్త తగలబెడుతున్నారని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ ఎన్టిపిసి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు.చెత్తను కాల్చడంపై నిషేధం ఉన్నందున సదరు వ్యక్తులను గుర్తించి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అందె శ్రీ ఆకస్మిక మృతి తెలంగాణ కి తీరని లోటు

**ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ నేత**



**జమ్మికుంట, నవంబర్12( ప్రజాజ్యోతి ):** పద్మశ్రీ అందె శ్రీ ఆకస్మిక మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు ఆయన రాసిన జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ నేత అన్నారు. ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సమాజం గొప్ప కళాకారుడిని కోల్పోవడం తీరని విషాదాన్ని నింపిందని, తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై "జయ జయహే తెలంగాణ గీతం "మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు "లాంటి గేయాలు కోట్లాది ప్రజల గొంతుకై నిలిచింది తెలంగాణ సాహితీ కిరణం నేలకొరడం బాధాకరం అని, తెలంగాణ రాష్ట్ర సాధనలో జాతిని జాగృతం చేయడంలో ఆయన కృషి చిరస్మరణీయం అందె శ్రీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామని, అందె శ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్శల్ దుర్గం నగేష్**




**ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి) నవంబర్ 12:** ఢిల్లీలోని ఎర్రకోటలో బాంబు పేలుడు ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్శల్ దుర్గం నగేష్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం సంభవించిన బాంబు పేలుడు ఘటనలో మృతి చెందిన 12 మందికి సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎర్రకోట సమీపంలో ఉన్న వ్యాపార దుకాణాలన్నీ ధ్వంసమయ్యాయని, తీవ్ర నష్టం వాటిల్లిందని,. మృతి చెందిన, గాయపడిన ఒక్కొక్క కుటుంబానికి రూ. కోటి ఇవ్వాలని కోరారు. సంఘటనలో నష్ట పోయిన షాపు యజమానులు, వ్యాపార సంస్థలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. బాంబు పేలుడు ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పట్టుకొని కులం మతం అనే బేధం లేకుండా ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

## వృద్ధ దంపతులపై ఆటో డ్రైవర్ దోపిడి

**- 2.5 తులాల పుస్తెలుతాడు, రూ.2 వేల నగదు అపహరణ**

**-కేసు నమోదు - దర్యాప్తు ప్రారంభం**

**- వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ : రామ్మోహన్**




**వేములవాడ,నవంబర్12(ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కామారెడ్డి జిల్లా,రామారెడ్డి మండలం, అన్నారం గ్రామానికి చెందిన దేవుపల్లి భూదవ్వ - చంద్రయ్య దంపతుల వద్ద ఆటో డ్రైవర్, అతని అనుచరుడు దోపిడీకి పాల్పడ్డారు. నాంపల్లి గుట్టకు వెళ్లడానికి తిప్పాపూర్ వద్ద ఆటోలో ఎక్కిన దంపతులను మరోవైపు తీసుకెళ్లి బెదిరించి, వారి వద్ద ఉన్న 2.5 తులాల పుస్తెలుతాడు, రూ.2 వేల నగదు లాక్కొని పరారయ్యారు. సి ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్సై రామ్మోహన్ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పేకాట స్థావరాలపై మెరుపు దాడి.. ఆరుగురు అరెస్ట్

**ఇల్లందకుంట,నవంబర్12 ( ప్రజాజ్యోతి ):** పేకాట స్థావరంపై మెరుపు దాడి చేసి బుధవారం 6గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లి శివారులో కొంతమంది వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి అరెస్టు చేసి రూ. 18,300 స్వాధీనం చేసుకున్నామన్నారు. చట్టావ్యతిరేకంగా ఎవరైనా జూదం ఆడినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహణ



**కరీంనగర్ టౌన్ నవంబర్ 12(ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆధ్వర్యంలో,జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సరిత సమన్వయంతో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఈ నెల నవంబర్ 14 నుండి 20 వరకు జరగబోయే జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలపై విశదంగా చర్చలు జరిగాయి.వారోత్సవాలు మొత్తం ఏడు రోజులపాటు వైభవంగా, ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించబడనున్నాయి.

**వారోత్సవాల కార్యక్రమాల షెడ్యూల్:1వ రోజు (14 నవంబర్): ప్రారంభోత్సవ వేడుకలు 2వ రోజు: పుస్తక ప్రదర్శన 3వ రోజు: ప్రసిద్ధ వ్యక్తుల ప్రసంగాలు, పుస్తక విరాళాల సేకరణ 4వ రోజు: కవిసమ్మేళనం 5వ రోజు: వ్యాసరచన, ఉపన్యాసాలు, క్విజ్ పోటీలు 6వ రోజు: మహిళలు, పిల్లలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు -రంగోలి, మెహెంది మొదలైనవి 7వ రోజు (20 నవంబర్): సాక్షరతా దినోత్సవం మరియు ముగింపు కార్యక్రమం** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ:గ్రంథాలయాలు కేవలం పుస్తకాలను భద్రపరిచే ప్రదేశాలు కావు – అవి జ్ఞానం, ఆలోచన,చైతన్యం పంచే ఆలయాలు.పుస్తకం ప్రతి మనిషి జీవితాన్ని మారుస్తుంది. ఈ గ్రంథాలయ వారోత్సవాల ద్వారా పుస్తకాల పట్ల ఆసక్తిని పెంపొందించి, చదువుతో సమాజాన్ని చైతన్యవంతం చేయడం మా లక్ష్యం.యువత, విద్యార్థులు, మహిళలు, ప్రతి పౌరుడు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పఠన సంస్కృతిని బలోపేతం చేయాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## 17% లోపు తేమ వచ్చాక ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలింపు**

**-ధాన్యం కొనుగోలు పై రైతులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ -12:** రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 % లోపు వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.రైతులు వరి కోతల తర్వాత మంచిగా ధాన్యాన్ని ఆరబెట్టుకొని మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పొలం నుండి నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావద్దని కలెక్టర్ కోరారు.17% లోపు ధాన్యంలో తేమ వచ్చేవరకు ఆర పెట్టుకోవాల్సి ఉంటుందనిలి లేకపోతే ధాన్యం కాంటా ఆలస్యంగా 4 నుంచి 5 రోజుల తర్వాత జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం వేరే రైతులు తీసుకుని వస్తే మీ కంటే వెనుక వచ్చిన ఆరిన వడ్లను కంటా పెట్టడం జరుగుతుందని అన్నారు. మన తర్వాత వచ్చిన వారి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు బాధపడుతూ ఫిర్యాదు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని కలెక్టర్ తెలిపారు. రోజంతా ఆరబెట్టిన ధాన్యం పై **రాత్రిపూట ప్లాస్టిక్ కవర్లు కప్పుకోవాలని**. లేకపోతే, రాత్రి పూట ఆరిన ధాన్యం లో మరల తేమ శాతం పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు.రైతులు ఆరిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే అదే రోజు కాంటా వేసి సంబంధిత మిల్లులకు కూడా ధాన్యాన్ని తరలిస్తారని అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బంది పడకుండా ఉండాలంటే ధాన్యాన్ని ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని మనవి చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడుల పంపిణీ



**ఇల్లందకుంట,నవంబర్12 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం టేకుర్తి తెలంగాణ మోడల్ స్కూల్ లో బుధవారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ జగదీశ్వర్ పదవ తరగతి, ఇంటర్ మీడియట్ విద్యార్థులు 100 మందికి పరీక్షా ప్యాడ్ లను పంపిణీ చేసినారని ఇంచార్జీ ప్రిన్సిపాల్ పి. తిరుపతి రెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించే విధంగా జగదీశ్వర్ వారి తల్లి పేరుమీద ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే అవకాశం వారికి లభించే విధంగా వారికి భగవంతుని ఆశీస్సులు ఉండాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పల అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ ఉపకార వేతనముల కోరకు కు దరఖాస్తులు ఆహ్వానం

**-వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ -12:** 2024-2025, - 2025-26 సంవత్సరంకు గాను ప్రీ మెట్రిక్ ఉపకార వేతనముల కోరకు కు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా వెనక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ,10వ, బి.సి విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ప్రీ మెట్రిక్ఉపకారవేతనాలకు[illegible].వెబ్ సైట్ లో ఫ్రెష్, రెన్యువల్ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే.రంగారెడ్డి ఆ ప్రకటనలో కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ 12:** ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి భరోసా కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది తో మాట్లాడి వారి విధులు, పనితీరు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధి గ్రామాలలో జరిగే నేరాల గురించి, సమస్యల గురించి ప్రజల జీవన విధానం గురించి, ఇక్కడ పరిస్థితిల గురించి, ముఖ్యమైన ప్రాజెక్టు లు గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి గ్రామాలను, కాలనీ లను సందర్శించి ప్రజలతో మమేకమై ప్రజల లో నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత ఉంది అని సీపీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రోడ్ సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేయాలి అన్ని శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్లకు గుర్తింపు ఆ ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నెల 15 వ తేదీన జరిగే లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులు రాజీ పడేవిధంగా ఇరువర్గాల వారితో మాట్లాడి రాజీ మార్గం రాజ మార్గం అని సూచించాలని తెలిపారు.తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., ఏసీపీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్.ఐ ఉపేందర్ పాల్గొన్నారు.

# నేడు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ బందు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి ), నంబర్ 12:** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమారుడు అకాల మరణం చెందినందవల్ల సంతాపంగా నేడు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీకి బందు ప్రకటించినట్లు పెద్దపల్లివ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావునఅడ్తీ దారులు ఖరీదు దారులు నేడు పెద్దపల్లి పత్తి మార్కెట్ యార్డు క్రయవిక్రయాలు నిలిపివేస్తున్నందున .రైతులు గమనించవలసిందిగా కోరారు.

# గురుకుల పరిసరాలను పరిశుభ్రం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-మంథని గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) నవంబర్-12:** గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లోని గురుకులం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హాస్టల్ లో అందించే భోజనం నాణ్యత పెంచాలని , విద్యార్థులకు రుచికరంగా వంటలు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే 10వ తరగతి పరీక్ష లలో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని ముఖ్యమైన పాఠ్యాంశాలను రివిజన్ చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారామెడికల్ కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ గడువు 27 నవంబర్ వరకు పొడగింపు

**- సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.నరేందర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ -12:** పారామెడికల్ కోర్సులు ప్రవేశాల దరఖాస్తుల స్వీకరణ గడువు 27 నవంబర్ వరకు పొడిగించామని, సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా నడుస్తున్న 28 అలైడ్ హెల్త్ సైన్స్ కళాశాల నందు తెలంగాణ పారామెడికల్ డిప్లమా కోర్సులలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం తెలంగాణ పారామెడికల్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసిందని అన్నారు. డి.ఎం.ఎల్.టి నందు 30 సీట్లు, డయాలసిస్ నందు 30 సీట్లు కోర్సులలో చేరడానికి ఇంటర్ నందు బైపిసి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, బైపిసి విద్యార్థుల సరిపడా లేని సందర్భంలో ఇంటర్ ఎంపీసీ విద్యార్థులకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.నవంబర్27 సాయంత్రం 4 గంటల లోపు సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ప్రభుత్వ వైద్య కళాశాల) రామగుండం నందు దరఖాస్తు స్వీకరిస్తామని అదనపు సమాచారం కొరకు పారామెడికల్ బోర్డు వెబ్ సైట్ సందర్శించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఫ్లెక్సీలు హోర్డింగ్స్ ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



**కరీంనగర్ టౌన్, నవంబర్ 12( ప్రజాజ్యోతి):**జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా గత రెండు రోజులుగా నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హోర్డింగులు, ఫ్లెక్సీలు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.నల్గొండ పట్టణంలో జాగృతి జనంబాటలో వస్తున్న కవితక్కు స్వాగతం తెలపడానికి ఏర్పాటు చేసుకున్న హోర్డింగులు, ఫ్లెక్సీలను రాత్రికి రాత్రే తొలగించడం ప్రభుత్వం యొక్క దివాలా కోరుతనానికి నిదర్శనమన్నారు.కవిత ప్రజల మనస్సులో ఏర్పాటు చేసుకున్న స్థానాన్ని ఎవరు చెరిపెయ్యలేరని అన్నారు.

# అనారోగ్యంతో రిటైర్డ్ ఏఎస్ఐ మృతి



**కరీంనగర్ క్రైం,నవంబర్ 12,ప్రజాజ్యోతి:**అనారోగ్యంతో ?రిటైర్డ్ ఏఎస్ఐ మడుపు రామచంద్రం బుధవారం మృతి చెందాడు,?కరీంనగర్ పోలీస్ శాఖలో సీనియర్ ఫోటోగ్రాఫర్‌గా పనిచేసి, రిటైర్ అయిన ఏఎస్ఐ అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ మడుపు రామచంద్రం బుధవారం సాయంత్రం మృతి చెందాడు,?అంత్యక్రియలు గురువారం ?రామచంద్రం సొంత గ్రామం అయిన బొమ్మకల్ నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు,?ఈ సందర్భంగా మడుపు రామచంద్రం ఆత్మకు శాంతి చేకూరాలని కమిషనరేట్ పోలీసులు సానుభూతి తెలిపారు,

# నాణ్యమైన ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-కొనుగోలు చేసిన ధాన్యం అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలి**

**-సుల్తానాబాద్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ -12:-** ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలంలోని చిన్న బొంకూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కే. శ్రీనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు సదరం / యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ

### .... అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) నవంబర్ -12:** పెద్దపల్లి జిల్లాలో ప్రతినెల సదరం/యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ రామగుండం,గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు పారదర్శకముగా నిర్వహించడం జరుగుతుందని అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి నెల వారిగా జిల్లాలో 21 కేటగరీలకు సంబందించిన దివ్యాంగులకు ఆయా తేదిలలో సదరం/ యూ.డి.ఐ.డి. క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని,పెద్దపల్లి జిల్లాలో నవంబర్-2025 నెలకు సంబందించి, తేది:12 నవంబర్24 నవంబర్ రోజులలో శారీరక వికలాంగులకు, 17 నవంబర్ మానసిక వికలాంగులకు, 28 నవంబర్ చెవిటి వారికి, 29నవంబర్ న కళ్ళు మరియు దృష్టి లోపం గల వారికి క్యాంపులు నిర్వహించబడుతుందని,పెద్దపల్లి జిల్లాలో కొత్తగా వికలత్వం సంబందించి మీ సివా నందు సదరం/ యూ.డి.ఐ.డి. నమోదు చేసుకున్న, రెన్యూవల్ గురించి నమోదు చేసుకున్న వారు, మీకు 'ఏ' తేదిన రమ్మని సమాచారము,ఫోన్ వచ్చిన వారు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి క్యాంపునకు మీ వికలత్వమునకు సంబందించిన పూర్తి సమాచారంతో క్యాంపునకు హాజరు కావలని, క్యాంపునకు హాజరు అయిన తదుపరి సంబందిత దృవీకరణ సర్టిఫికెట్ (యూ.డి.ఐ.డి.) కార్డు మీ ఇంటి అడ్రస్ వివరములకు పోస్టు ద్వార వస్తుందని తెలిపారు ఎవరైన మధ్యవర్తులు,హాస్పిటల్ సిబ్బంది,ఇతర సిబ్బంది, మిమ్ములను డబ్బులు, ఇతర ఏ విధముగానైనా ప్రలోభాలకు గురి చేసి సర్టిఫికెట్ వచ్చేల చేస్తామని మిమ్ములను సంప్రదిస్తారో అట్టి వారి వివరాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పెద్దపల్లి రూమ్: నెంబర్. 201 నందు వారి వివరాలు అందించగలరని ఆయన పేర్కొన్నారు.-

# గొర్రెల పెంపకందారులను పరామర్శించిన - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మారం నవంబర్12(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల పరిధిలోని పెర్కపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం విషాహారం 62గొర్రెలు మృతి చెందాయి.బుధవారం రోజున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెర్కపల్లి గ్రామానికి వెళ్లి గొర్రె పెంపకం దారులను కలిసి అధైర్య పడద్దని వారిలో మనోధైర్యం నింపి, పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల మాట్లాడుతూ విషాహారం తిని 62 గొర్రెలు చనిపోతే ప్రభుత్వానికి గాని,ఇక్కడి మంత్రికి గానీ చలనం వస్తలేదని మండి పడ్డారు.బాధితులను ఆదుకునే కనీస సోయి కూడా వారికి లేదని విమర్శించారు.కనీసం అనారోగ్యం పాలైన వాటికి మందులు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో పాలకులు,అధికారులు ఉన్నారని అన్నారు.ఇప్పటికైనా పాలకులు,అధికారులు స్పందించి తక్షణమే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బాధితులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బాధితుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా క్షేత్రం లో పోరాడుతుందని అన్నారు.మాజీ మంత్రి వెంట నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి,బిఆర్ఎస్



మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్,ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి ,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, పార్టీ నాయకులు ఐతే వెంకటస్వామి,కాంపల్లి చంద్రశేఖర్,ఆవుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలి

### -డంప్ యార్డులో తడి, పొడి చెత్త వేరు చేయాలి-అవసరమైన యంత్రాలు, పరికరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### -అన్ని అమ్మకాలు రైతు బజార్లో జరగాలి-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 12 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కొత్త చెరువును ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. చెరువు కట్ట పైకి వెళ్లి, పరిసరాలు సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువు పరిసరాలు మొత్తం శుభ్రం చేయాలని, చెత్తాచెదారం, చెట్లు తొలగించాలని సూచించారు. ఇక్కడ అవసరమైన యంత్రాలు, సామగ్రిపై ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.

**నిర్వహణ సక్రమంగా చేపట్టాలి:**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. తడి, పొడి చెత్త వేరు చేసే విధానం, ఆవరణ పరిసరాలు పరిశీలించారు. నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అన్నారు. కంపోస్ట్ షెడ్ ను పరిశీలించి కంపోస్ట్ తయారీ వివరాలను ఆరా తీశారు. డంపింగ్ యార్డుకు కావాల్సిన యంత్రాలు, పరికరాలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

**రైతు బజార్ లోనే విక్రయాలు చేయాలి:**సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్ లో చికెన్, మటన్, చేపలు, కూరగాయల విక్రయాలు పూర్తి స్థాయిలో ఇక్కడే చేసేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కూరగాయల షెడ్ ను పరిశీలించారు. స్లాటర్ హౌస్ నిర్మించి, చికెన్, మటన్, చేపలు విక్రయాల పూర్తి స్థాయిలో చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరిశీలనలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ నవంబర్ 12 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్స్ లో గన్నేరువరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి పెళ్లి రిసెప్షన్ కు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. అక్టోబర్ 31న తిరుమల సన్నిధిలో ఉపేందర్ రెడ్డి వివాహం జరుగగా, బుధవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్స్ లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ రిసెప్షన్ కు హాజరైన వారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి మానకొండూర్, గోపగోని బస్వయ్య గౌడ్ శంకరపట్నం, బండారి రమేశ్ తిమ్మాపూర్,ముక్కిస రత్నాకర్ రెడ్డి బెజ్జంకి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి చిగురుమామిడి,పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, తన్నీరు శరత్ రావు, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, సిరిగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, గంకి లక్ష్మారెడ్డి,బొడిగె కొండయ్య గౌడ్,ఎస్.కొండల్ రావు,చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి,మామిడి అనిల్ కుమార్, ఆశిక్ పాషా, మాతంగి అనిల్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు సునీల్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, వి.జ్యోతి, పద్మ, కె.పద్మ,దూలం దేవేంద్ర,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, తాళ్లపల్లి నరేశ్,కోంద్ర సురేష్, ఇర్ఫాన్, తమిశెట్టి రాజేష్, కానిగంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి

### బార్ కౌన్సిల్ అభ్యర్థి పొన్నం అశోక్ గౌడ్



**సుల్తానాబాద్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎల్లవేళలా కృషి చేస్తానని హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, మాజీ అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్, తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్, పొన్నం అశోక్ గౌడ్ అన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ గౌడ్ బుధవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమయ్యారు. బార్ కౌన్సిల్ ఎన్నికలలో మద్దతు ఇచ్చి తనను గెలిపించాలంటూ అశోక్ గౌడ్ న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదులకు అందించే డెత్ బెనిఫిట్ ను రూ.లు 15 లక్షలు చెల్లించెందుకు, న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడానికి, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎజిపి దూడం ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు భూసారపు బాల కిషన్ ప్రసాద్, మడూరి ఆంజనేయులు, ఆవుల లక్ష్మీ రాజం, పడాల శ్రీరాములు, జోగుల రమేష్, అవునూరి సత్యనారాయణ, కోడం అజయ్,, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, గుడ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి పుస్తెలు అందజేత

**బిగూడెం చిట్నేని మాధవి వెంకటేశ్వర్లు..**



**ముస్తాబాద్: నవంబర్ 12(ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గంగాధరి కనకవ్వ రాజనర్సయ్య, కనిష్ట పుత్రిక కళ్యాణి వివాహం ఈనెల 16వ తారీఖున ఉన్నందున వారి కుటుంబ పరిస్థితులను చూసి ఓబీసీ మోర్చా ముస్తాబాద్ మండల అధ్యక్షులు చిగురు వెంకన్న గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వర్లు సంప్రదించి వారి కుటుంబ పరిస్థితులను వివరించి గా పుస్తెలు ఇవ్వగలరని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు వెంటనే పుస్తెలు ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది., ఓబీసీ మోర్చా ముస్తాబాద్ మండల అధ్యక్షులు చిగురు వెంకన్న పుస్తెలు అందజేశారు, ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యాసాగర్ రావు భారతి, చిట్నేని శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా ముస్తాబాద్ మండల అధ్యక్షులు చిగురు వెంకన్న బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట్ స్వామి బీసీ యువజన సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్ భగత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పారమిత విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**కరీంనగర్ టౌన్, నవంబర్ 12( ప్రజాజ్యోతి):** ఈ నెల 6,7 వ తేదీలలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని టి.జి.ఐ.ఆర్.డి. (తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ) , రాజేంద్రనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 9 వ తరగతి కి చెందిన యన్. ప్రమధ శ్రీ , యస్. శ్రీ సాన్విక , కె. శ్రీ వికాస్, కె. వైష్ణవి లు రాష్ట్రస్థాయి గాత్ర సంగీత పోటీల బృంద విభాగం లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి పొంది, జాతీయస్థాయి కి ఎంపికయ్యారు. సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్రాజీవ్ , ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీనాథ్ చేతులమీదుగా మెమోంటో, సర్టిఫికేట్స్, 5000/- రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లో జాతీయస్థాయి కి ఎంపికైన విద్యార్థులను, సంగీత ఉపాధ్యాయులను కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వినోద్ రావు, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ, కిరణ్ లు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబాలను పరామర్శించిన

**మాజీ మంత్రి కొప్పుల**

**బుగ్గారం,నవంబర్12(ప్రజాజ్యోతి):** మాజీమంత్రికొప్పులఈశ్వర్బుధవారం రోజున మండలం లోని పలు గ్రామాల్లో భాధిత కుటుంబాలను పరామర్శించారు. బుగ్గారం గ్రామానికి చెందిన జక్కుల శివాని, సిరికొండ గ్రామానికి చెందిన గజ్జెల శ్రీనివాస్ లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చి సానుభూతి తెలిపారు. అనంతరం మద్దునూర్ గ్రామానికి చెందిన బండారి తిరుపతి కి ఇటీవల నడుము ఆపరేషన్ జరుగగా ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో గాలిపెల్లి మహేష్, చీర్నేని మల్లేష్, మసర్తి రాజిరెడ్డి, పొన్నం సత్తన్న తెరాస పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం

**...రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి .శ్రీధర్ బాబు**

**గామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు**

**ఆసక్తి గల విద్యార్థులకు హైదరాబాదులోని టీ వర్క్స్ సందర్శనకు ఏర్పాట్లు**

**మంథని టీ వర్క్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని జూనియర్ కళాశాలలో 44 లక్షలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**






**మంథని/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-12:** నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. బుధవారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని డ్రీమ్ స్టార్ట్ కార్యాలయంలో టీ వర్క్స్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సంబంధించిన మైండ్ సెట్ మేకర్ పుస్తకాన్ని ఆవిష్కరించి,ఇంగ్లీష్ టు తెలుగు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫిడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న నైపుణ్యం వెలికి తీయడానికి ప్రభుత్వం పూర్తి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 20 పాఠశాలల్లో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కార్యక్రమాలలో ఆసక్తిగా పాల్గొంటున్న విద్యార్థులకు హైదరాబాద్ లోనే టీ వర్క్ సందర్శనకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. అనంతరం మంథని పట్టణంలోని పోచమ్మ వాడలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. రైతులకు తూకంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని, 48 గంటలో బ్యాంకు ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. అంతకంటే ముందుమంథని జూనియర్ కళాశాలల ఆవరణలో 44 లక్షలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సీఈఓ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అభివృద్ధిలో వైఫల్యం చెందింది

**బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి**





**ముస్తాబాద్: నవంబర్ 12( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 6 గ్యారెంటీల పేరిట 420 హామీల పేరిట ప్రజలకు హామీలను ఇచ్చి, ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని ఏ గ్రామంలో చూసినా కాంగ్రెస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి ఏమిలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ గ్రామన కట్టిన ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలకు కలర్లు కూడా వేపించే చేత కాని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వందని, అని అన్నారు అలాగే సంక్షేమును ప్రజలకు అందించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మీ పేరిట అడబిడ్డలకు అందని 2500 పథకం, రైతుకు ఏటా అందిస్తానన్న 15 వేల భరోసా మోసం, రైతు కూలీలకు అందని 12 వేలు, 2 లక్షల ఋణమాఫీ పేరిట మోసం, 500 వరి బోనస్ మోసం, వృద్ధులకు చేయూత పేరుతో 4 వేలు పెన్షన్ అందిస్తామని మోసం, అందరికీ అందని గృహ జ్యోతి, యువవికాసం పేరుతో యువతతో లక్షల అప్లికేషన్ లు చేపించుకొని ఆ పథకాన్ని అటుకెక్కించిన తీరు, విద్యా రంగం పేరుతో కాలేజీ వెళ్ళే అమ్మాయికు స్కూటీలు ఇస్తానని మోసం, మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూలు పేరుట ఘరానామోసం, ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు పేరిట విద్యార్థుల మోసం చేశారని, ఇవే కాకుండా 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలందరినీ మోసం చేస్తున్నటువంటి తీరును ప్రజలు గ్రహించి, ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో చిత్తుచిత్తు ఓడించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పారిపెల్లి శ్రీనివాస్, పడిగే ఆంజనేయులు, కోడె శ్రీనివాస్,సోషల్ మీడియా వారియర్ పరిధిపేట వెంకటేష్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, భూక్య మధు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విచారణ చేపట్టిన అధికారులు

**-విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా చూస్తాం-ఇంటర్ బోర్డ్ స్పెషల్ ఆఫీసర్ రమణారావు**

**జమ్మికుంట, నవంబర్12 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకి ఎవరికి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ రమణారావు తెలిపారు. మెరుగైన విద్య కోసం పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కిన విద్యార్థుల ఫిర్యాదు మేరకు ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ బోర్డ్ అధికారులు బుధవారము విచారణ చేపట్టారు. విద్యార్థుల, లెక్చరర్ ల, తల్లిదండ్రుల తో, విద్యార్థి సంఘాల నాయకులతో, పూర్వ విద్యార్థులతో విడివిడిగా విచారణ చేపట్టారు. వారు తెలిపిన సమాచారాన్ని నమోదు చేసుకొని పూర్తి నివేదిక బోర్డు కమిషనర్ కి అందజేస్తామని తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మెరుగైన విద్య కోసం పక్కా భవనాల నిర్మాణం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి కబ్జాకు గురవుతున్న స్థలాలను సైతం కాపాడుకుంటూ వస్తున్నామని కళాశాలకు కానీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కానీ నష్టం వాటిల్లితే ఎంతటి వారైనా చట్టప్రకారం శిక్షించే వరకు తమ పోరాటం ఆపేది లేదని తెలిపారు. విద్యార్థులకు నష్టం చేకూర్చే లెక్చరర్ ఎవరైనాప్పటికీ వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల



భవిష్యత్తుతో ఆడుకొని వారిని భయభ్రాంతులకు గురి చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కళాశాల లో చదివే విద్యార్థులకు హాజరు శాతంలో విద్యాబోధనలో ఎలాంటి అసౌకర్యాలు తలెత్తిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ఎవరైనా ఇంటర్ బోర్డు సూచించిన సమయపాలన పాటిస్తూ టైం టేబుల్ ప్రకారం విద్యా బోధన చేయాలని వ్యక్తిగత దూషణలకు వెళ్లి విద్యార్థులపై వారి భవిష్యత్తుపై రుద్దితే సహించేది లేదని బోర్డ్ ప్రత్యేక అధికారి రమణ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ బోర్డ్ విద్యాధికారి గంగాధర్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్,ఆవుల తిరుపతి, పర్లపల్లి నాగరాజు,గట్టు సాయిరాం, కొమ్ము అశోక్, హరీష్ ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కొడిమ్యాల,నవంబర్ 12,(ప్రజాజ్యోతి):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతులు చేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి నాచుపల్లి జేఎన్టీయూ కళాశాలలో మల్యాల,కొడిమ్యాల మండల పరిధిలోని రైతులు,రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి కోతల తర్వాత ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని పొలం నుండి నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దని కోరారు.కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తేమ శాతం వచ్చేవరకు ధాన్యం ఆరబెట్టాలని తెలిపారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం దిబ్బతులు చేసుకోవాలనిసమస్యలుంటేఅధికారులదృష్టికితీసుకురావాలనితె



లిపారు.ఈసమావేశంలోఆర్డీఓమధుసూదన్,డిఎస్ఓ జితేందర్ రెడ్డి,డిసిఓమనోజ్‌కుమార్,తహసీల్దార్‌కిరణ్‌కుమార్,మిల్లర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలను పూర్తి చేసుకున్న పైలెట్ గ్రామం లింగాల

**లింగాలలో 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరు-జిల్లా కలెక్టర్ అధికారుల పర్యవేక్షణలో పనులు వేగవంతం**

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్12:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన నిరుపేదలకు వరంగా మారింది.రాష్ట్ర ప్రభుత్వం ముందుగాకొన్నినియోజకవర్గాల్లో పైలెట్ నియోజకవర్గంగా,కొన్ని నియోజకవర్గం లో మండలానికి ఒక పైలెట్ గ్రామాన్ని ఎంపిక జరిగింది.అనంతరం దశలవారీగా అర్హులైన నిరుపేదలకు నియోజకవర్గ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి రేగొండ,గోరికొత్తపల్లి మండలలలో లింగాల,రామగుండాలపల్లె పైలెట్ గ్రామాలుగా ఎంపికయ్యాయి.రేగొండ మండలం లింగాల గ్రామం పైలెట్ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హులైన 50 మంది లబ్ధిదారులను అధికారులు గుర్తించడంతో 50 ఇళ్ళు మంజూరయ్యాయి.పైలెట్ గ్రామంగా ఎంపికైన లింగాల గ్రామంలో అధికారుల పర్యవేక్షణ హౌసింగ్ ఏఈ స్థానిక కార్యదర్శి లు గత మూడు నెలల కింద మార్కింగ్ ఇవ్వడంతో లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేశారు.లింగాల గ్రామాన్ని ఎమ్మెల్యే గండ్ర పైలెట్ గ్రామంగా గుర్తించడంతో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం అయ్యేలా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇప్పటికే మూడు పర్యాయాలు అధికారులతో కలిసి సందర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి,స్థానిక ఎంపీడీవో



వెంకటేశ్వర్ రావు సందర్శిస్తున్నారు.లింగాల గ్రామాన్ని హౌసింగ్ ఏఈ ప్రేమలత,స్థానిక పంచాయితీ కార్యదర్శి బొంపల్లి రాము పర్యవేక్షణలో లబ్ధిదారులను ఎప్పటికీ కలుస్తూ సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచన లు చేస్తున్నారు.లింగాల పైలెట్ గ్రామంలో 50 ఇల్లు మంజూరు కాగా 10 ఇంద్రమ్మ ఇల్ల పనులు పూర్తయి ప్రారంభానికి ఎదురుచూస్తుండగా,36 ఇల్లు స్లాబ్ లెవెల్ ప్లాస్టిక్ పనులు జరుగుతుండగా,మరో నాలుగు నిర్మాణాలు పూర్తి దశకు చేరువయ్యాయి.లింగాల పైలెట్ గ్రామాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో అధికారులతో పాటు స్థానిక కార్యదర్శి బొంపల్లి రాము,ఏ ఈ ప్రేమలత,కాంగ్రెస్ శ్రేణులు లబ్ధిదారులను ఎప్పటికప్పుడు కలుస్తూ నిర్మాణ పనులను చేసుకునేలా చూస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సకాలంలో బిల్లులు రావడంతో నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసుకుని గృహప్రవేశాలకు సిద్ధం అవుతున్నారు.

# రాజన్నపేట శివాలయంలో పుష్కర ఉత్సవాలు

**హంపి పీఠాధితులు రాక.**

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట పురాతన శివాలయంలో పుష్కరోత్సవాలు నేటి గురువారం నుంచి జరుగుతాయని బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ తెలిపారు. మహా కుంభ అభిషేకం ,శ్రీ కాలభైరవ స్వామి, సంతాన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ కాలభైరవ స్వామి సంతాన నాగేంద్ర స్వామి ప్రతిష్ట కార్యక్రమాలు మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలన్నింటినీ హంపి పీఠాధిపతులు విద్యారణ్య విరూపాక్ష పరమహంస పరి వాజిక చార్యులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కార్యక్రమాల 13 14 15 తేదీలలో సుఖానంద మంకీ బ్రహ్మశ్రీ రఘురాం శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ రామకోటి రామచంద్ర చంద్ర శర్మ పర్యవేక్షణలో వైభవంగా జరుగుతుందని గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు తెలిపారు. గురువారం రోజు సుప్రభాతం ,నిత్య పూజ, రుద్రాభిషేకం ,శాంతి పటం స్వస్తివాచకం, పృథ్వికి కారణం దేవత ఆహ్వానం ప్రధాన కలశ స్థాపన లక్షణామాలతో శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామికి అభిషేకం ,అగ్ని ప్రతిష్ట, సాయంకాలం పూజ తీర్థప్రసాద వితరణ శుక్రవారం ఉదయం సుప్రభాతం నిత్య పూజ రుద్రాభిషేకం రుద్రపంచ సూక్తి సువాసినీలిచే సామూహిక కుంకుమార్చనలు శ్రీ విద్యారణ్య భారతి స్వామి అను గ్రహం భాషణం అనంతరం మూలమంత్రం వాహనం ఉత్సవం పూజా తీర్థ ప్రసాదన్న విత్తనాలు శనివారం మహాబలి నివేదన పూజా కార్యక్రమాలు లలిత సహస్రనామ పారాయణంలో జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేశారు.



# బుగ్గారం మండలంలో పంటకోత ప్రయోగాలు



**బుగ్గారం, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):** బుగ్గారం మండల పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటలో పంట దిగుబడి అంచనా వేయుటకు కోత ప్రయోగాలు నిర్వహించం అని మండల వ్యవసాయ అధికారి అక్షిత తెలిపారు. ఈ ప్రయోగాల ద్వారా గ్రామ, మండల, జిల్లా రాష్ట్ర స్థాయి లో దిగుబడి అంచనాలు తయారు చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి అక్షిత, విస్తరణ అధికారులు శ్రీనివాస్, నవీద్,ఎంపీఎస్ఓ శిరీష,రైతులు గైని శ్రీనివాస్, రవీందర్ రావు, గోవిందుల మల్లేశం, కొమ్మినేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నాగారం చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**హసన్‌పర్తి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం నాగారం గ్రామశివారులో విషాదం చోటుచేసుకుంది. నాగారం గ్రామ చెరువులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం తేలియాడుతూ కనిపించింది.బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రజక సంఘం స్మశానవాటిక సమీపంలోని చెరువులో స్థానికులు ఆ మృతదేహాన్ని గమనించారు. సమాచారం అందుకున్న హసన్‌పర్తి పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.పోలీసుల వివరాల ప్రకారం మృతుడు సుమారు 25 సంవత్సరాల వయస్సు కలిగి, నల్లగా ఉండి, ఎత్తు సుమారు 5 అడుగులు 6 అంగుళాలు. నలుపు రంగు జీన్స్ ప్యాంటు, నలుపు టీ షర్టు ధరించి ఉన్నాడు. చాతిపై "సంతోష్ కమల" అని టాటూ ఉండగా, కుడి చెయ్యి, మెడ ఎడమవైపు కూడా టాటూలు ఉన్నాయి. ఎడమ చెవిలో కమ్మ, మెడలో వెండి గొలుసు ధరించి ఉన్నాడు. దగ్గరలో చేపలు పట్టినట్లు గాలాలు, ఒక సంచిలో చేపలు లభ్యమయ్యాయి.